క్లుప్తంగా

యూటీఎఫ్ కార్యవర్గం ఎన్నిక



ప్రమాణం చేస్తున్న నూతన కార్యవర్గ సభ్యులు

మొగల్తూరు: మొగల్తూరు మండల యూటీఎఫ్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా జిల్లా ప్రధాన కార్యదర్శి వీకేవీ రామభద్రం వ్యవహరించారు. గౌరవ అధ్యక్షుడిగా ఎన్.బుజ్జిబాబు, అధ్యక్షుడిగా సీహెచ్ కృష్ణ మోహన్, సహ అధ్యక్షుడిగా ఏవీ మురళీధర్, ప్రధాన కార్యదర్శిగా సీహెచ్ శ్రీనివాస్, కోశాధికారిగా కె.బ్రహ్మయ్యతో సహా ఇతర సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు.

క్రిస్మస్ వేడుకలను విజయవంతం చేయాలి



గుత్తుల సాల్మన్ దొర

పెనుగొండ: రాష్ట్ర ప్రభుత్వం విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్‌ను విజయవంతం చేయాలని ఎన్సీపీ మీడియా వింగ్ రాష్ట్ర అధ్యక్షుడు, బీఎస్ అధ్యక్షుడు గుత్తుల సాల్మన్ దొర ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. 20న బుధవారం సాయంత్రం నిర్వహించే సెమీ క్రిస్మస్ వేడుకలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా క్రైస్తవ మత పెద్దలు, పాదర్లు, క్రైస్తవ సంఘాల నాయకులు హాజరు కావాలని కోరారు.

అయోధ్య అక్షింతల అందజేత



భక్తులకు అక్షింతల గురించి వివరిస్తున్న సునీత

పాలకొల్లు సెంట్రల్: అయోధ్య శ్రీరాముని అక్షింతలు గ్రామాలు, వార్డులకు పంపిణీ చేశారు. మంగళవారం స్థానిక బుధవారపు వీధి రామాలయంలో ఉన్న అక్షింతలను గ్రామ, వార్డుల ఆధ్యాత్మిక సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర మహిళా విభాగ ప్రముఖ్ తొట్టెంపూడి సునీతాదేవి మాట్లాడుతూ గ్రామాలకు తీసుకువెళ్లే అక్షింతలను ఎవ్వరూ ఇళ్ల వద్ద పెట్టకూడదన్నారు. అక్షింతలు ఆయా ప్రాంతాల్లో ఉన్న ఆలయాల్లో మాత్రమే ఉంచి పంపిణీ చేయాలని సూచించారు. వాటిని చిన్న చిన్న పొట్లాలుగా ఏర్పాటు చేసి జనవరి 1 నుంచి 5వ తేదీ లోపు ప్రతీ హిందువు ఇంటికి అక్షింతలను అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కేవీఎల్ నరసింహరాజు, భరత్ తదితరులు పాల్గొన్నారు.

రేపు మండలస్థాయి చెకుముకి సంబరాలు

భీమవరం: విద్యా శాఖ, జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గురువారం మండల, పట్టణకేంద్రాల్లో చెకుముకి సంబరాలు నిర్వహిస్తున్నట్లు కన్వీనర్ రేపాక వెంకన్నబాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 10న పాఠశాల స్థాయిలో నిర్వహించిన చెకుముకి సైన్స్ సంబరాల్లో 250 పాఠశాలల్లోని 14 వేల మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. గురువారం నిర్వహించే సంబరాలు సందర్భంగా మండల స్థాయిలో తెలుగు, ఇంగ్లిష్ భాషల్లో చెకుముకి పరీక్ష నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేస్తామని పేర్కొన్నారు. అలాగే జనవరి 7న జిల్లాస్థాయి పరీక్షను భీమవరంలో నిర్వహిస్తామని వెంకన్నబాబు వివరించారు.

ఫెన్సింగ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



ఫెన్సింగ్ పోటీల్లో పతకాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

భీమవరం: విజయవాడ వీఆర్ సిద్దార్థ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన జేఎన్‌టీయూకే సెంట్రల్‌జోన్ ఫెన్సింగ్ పోటీల్లో భీమవరం ఎస్ఆర్‌కెఆర్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు పలు పతకాలను సొంతం చేసుకున్నారు. ఈ నెల 12 నుంచి మూడు రోజులపాటు నిర్వహించిన ఈ పోటీల్లో ఎం.వెంకటేష్ ఫాయిల్ విభాగంలో బంగారు పతకం సాధించగా ఎం.లీలాకృష్ణ సాబిరి విభాగంలో సిల్వర్ మెడల్ సాధించాడు. పతకాలు సాధించిన ఇద్దరు విద్యార్థులు ఈనెల 25 నుంచి మహారాష్ట్రలోని ఔరంగాబాద్‌లో నిర్వహించే సౌత్ వెస్ట్‌జోన్ పోటీల్లో జేఎన్‌టీయూకే బృందం తరపున ప్రాతినిధ్యం వహిస్తారని ఫిజికల్ డైరెక్టర్ పి.సత్యనారాయణరాజు చెప్పారు. పతకాలు సాధించిన విద్యార్థులను మంగళవారం కళాశాలలో అభినందించారు. వీరితోపాటు వై సుభాష్‌చంద్రకుమార్ ఎప్పీ విభాగంలో బ్రాంజ్ మెడల్ సాధించినట్లు తెలిపారు. ఫెన్సింగ్ పోటీల్లో పతకాలు సాధించిన విద్యార్థులను సాగి ప్రసాద్ రాజు, సాగి రామకృష్ణ నిశాంత్ వర్మ, గోకరాజు రామరాజు, సాగి విఠల్ రంగరాజు తదతరులు అభినందించారు.

సంక్షేమ సారథికి అండగా నిలవాలి



అబ్బిరాజుపాలెంలో నవరత్నాల బ్రోచర్‌ను అందిస్తున్న వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)

పాలకొల్లు అర్బన్: రాష్ట్రంలో సంక్షేమ పాలను కొనసాగిస్తూ సంక్షేమ సారథిగా ఉన్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు కోరారు. యలమంచిలి మండలం అబ్బిరాజుపాలెంలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని ఇంటింటికీ తిరిగి నవరత్నాల బ్రోచర్‌లను అందజేశారు. ఈ సందర్భంగా రజకుల పేటలో విద్యాకానుక, విద్యా, వసతి పథకాల ద్వారా లబ్ధి పొంది కళాశాల చదువులు చదవడానికి సీఎం జగన్ కారణమని డిగ్రీ, ఇంటర్ చదువుతున్న అక్కాచెల్లెళ్లు సీతామహాలక్ష్మి, ప్రసన్న తమ స్పందన తెలియజేశారు. వృద్ధులకు, మహిళలకు, విద్యార్థులకు ఎంతో మేలు చేస్తున్న సీఎం జగన్ మరళా అధికారంలోకి రావాలని కోరుకుంటున్నామని గుడాల గోపి ముందు ఆనంద వ్యక్తం చేశారు. గ్రామంలో మెయిన్‌రోడ్డు వెంబడి డ్రెయిన్ నిర్మించడానికి అంచనాల సిద్ధం చేయాలని అధికారులకు సూచనలు ఇచ్చారు. అలాగే సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకువస్తే సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తానన్నారు. విద్యుత్ స్తంభాలు, పంచాయతీ రోడ్లు నిర్మించాలని గుడాల గోపిని పలువురు కోరారు. కొబ్బరి దింపు కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దెందులూరు నియోజకవర్గ పార్టీ పరిశీలకులు యడ్ల తాతాజీ, గ్రామ సర్పంచ్ కామిశెట్టి సాయిబాబా, ఎంపీటీసీ సభ్యుడు శిరిగినీడి లక్ష్మి, శిరిగినీడి దొరబాబు, వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు గాడి దుర్గాప్రసాద్, వైస్ఎంపీపీ కొప్పాడి శ్రీను, గ్రామ పార్టీ నాయకులు కొంబత్తుల వెంకటేశ్వరరావు, తాడి కాంతారావు, కొంబత్తుల సత్యనారాయణ, యన్నాబత్తుల శాంతారావు, పొన్నమండ నరసింహస్వామి, శిరిగినీడి నాగభూషణం, బొరుసు చిట్టిబాబు, బొరుసు శ్రీను, మండల నాయకులు ఓదూరి భాస్కరరావు, బోనం బులివెంకన్న, మంద హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

దేశానికి దిక్సూచిగా సీఎం జగన్



సిద్ధాంతంలో వైఎస్సార్ సీపీ ఆవిష్కరిస్తున్న నాయకులు



వడలిలో ప్రగతి నివేదికను ఆవిష్కరిస్తున్న నాయకులు

పెనుగొండ: సంక్షేమ పథకాల అమలులో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశానికి దిక్సూచిగా నిలవడంతో ప్రతి పేదవాడూ మరోసారి సీఎంగా జగనే కావాలని కోరుకుంటున్నారని వైఎస్సార్ సీపీ మండల ఉపాధ్యక్షుడు పులిదిండి వెంకటేశ్వరరావు అన్నారు. మంగళ వారం సిద్ధాంతం సచివాలయం-02, వడలి సచివాలయం వద్ద నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రగతి నివేదికను ఆవిష్కరించి, వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేశారు. సంక్షేమ పథకాలు అమలుతో పాటు, ఆరోగ్యానికి సీఎం జగన్ భరోసాగా నిలుస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.5 లక్షల నుంచి రూ.25 లక్షల కవరేజీ వరకూ ఆరోగ్యశ్రీని పెంచి పేదలకు అండగా నిలిచారన్నారు. క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులతో పాటు, ఇతర వ్యాధులను ఆరోగ్యశ్రీలోకి చేరడం వల్ల పేదల ఆరోగ్య ఇబ్బందులు తప్పుతున్నాయన్నారు. సర్పంచ్ కాసాని విజయలక్ష్మీ, ఎంపీటీసీ సభ్యులు చిన్నం ఏడుకొండలు, గుత్తుల సత్యవతి, రెడ్డి గణేశ్వరరావు, చిటికెన గంగాభవానీ బాబీ, జిల్లా ప్రధాన కార్యదర్శి దంపనబోయిన బాబూరావు, మండల కన్వీనరు నలిమిల్లి వేణు ప్రతాప రెడ్డి, ఎస్సీ సెల్, బీసీ సెల్ మండల కన్వీనర్లు పలివెల శ్రీను, కాసాని శ్రీను పాల్గొన్నారు.

పెనుగొండలో

వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా పెనుగొండ సచివాలయం-05 పరిధిలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి జగన్ ఉండాల్సిన ఆవశ్యకత నువివరిస్తూ ప్రజా మద్దతును కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు తాడి సుబ్బిరెడ్డి, పార్టీ నాయకులు, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

దాళ్వాసాగుకు అందుబాటులో సాగునీరు



మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు

పోడూరు: రానున్న దాళ్వాసాగులో ప్రతీఎకరాకు సాగునీరు అందించేందుకు మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు చర్యలు తీసుకున్నారని జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో జెడ్పీటీసీ సభ్యుడు పెద్దిరాజు మాట్లాడుతూ రైతు సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించిందన్నారు. తుపాను వల్ల తీవ్రంగా నష్టపోయిన రైతులను ఆదుకునేలా ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లలో రైతుకు అనుకూలంగా నిబంధనలను సడలించిందని వివరించారు. పేదల ఆరోగ్యానికి మరింత భరోసా కల్పించేవిధంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్యశ్రీ పరిధిని రూ.25 లక్షలకు పెంచారన్నారు. ఎంపీపీ సుమంగళి సాగర్ మాట్లాడుతూ సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పేదల పక్షపాతి అనీ, ప్రభుత్వానికి మంచిపేరు తీసుకొచ్చే విధంగా పథకాలను పేదప్రజలకు అందించేందుకు, గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పని చేయాలని అధికారులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

క్రిస్మస్ శుభాకాంక్షలు

సమావేశంలో జెడ్పీటీసీ పెద్దిరాజు, ఎంపీపీ సుమంగళి సాగర్‌లు క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ డి.సుహాసిని, తహసీల్దార్ ఆర్‌వీ కృష్ణారావు, వైస్ ఎంపీపీ ఇందుకూరి సీతారామరాజు, ఏఎంసీ వైస్ చైర్మన్ గుబ్బల వీరబ్రహ్మం, పోడూరు సర్పంచ్ శెట్టిబత్తుల సువర్ణరాజు పాల్గొన్నారు.

చింతపర్రులో వికసిత్ సంకల్ప యాత్ర



చింతపర్రులో మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి డాక్టర్ డి.మహేశ్వరరావు

పాలకొల్లు అర్బన్: కేంద్రప్రభుత్వం అమలు చేసే పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో వికసిత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహిస్తున్న జిల్లా వైద్యాధికారి డాక్టర్ డి.మహేశ్వరరావు చెప్పారు. మండలంలోని చింతపర్రులో మంగళవారం నిర్వహించిన వికసిత్ సంకల్పయాత్ర అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నిరుపేదలకు కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలను అందిస్తున్నట్లు చెప్పారు. సర్పంచ్ గుమ్మాపు పెద్దిరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ నాయకుడు ఉన్నమట్ల కబర్ధి, మెడికల్ ఆఫీసర్ డా. అద్దాల ప్రతాప్‌కుమార్, పశువైద్యులు డా.వరప్రసాద్, ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు, హౌసింగ్ ఏఈ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ల్యాబ్ సామగ్రి అందజేత



వాసవిక్లబ్ టీమ్ 2020 ఆర్థిక సాయంతో సమకూర్చిన ల్యాబ్ సామగ్రిని చూపుతున్న ఉపాధ్యాయులు

నరసాపురం రూరల్: విద్యకు అధిక ప్రాధాన్యతను ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లో విద్యార్థులకు సకల సౌకర్యాలను సమకూరుస్తుందని, దీనికి ప్రైవేటు వ్యక్తులు, సంస్థల సహాయం తోడైతే విద్యాలయాలు మరింత పురోగతి చెందుతాయని ప్రధానోపాధ్యాయురాలు ఎం.బాలనాగమణి అన్నారు. మంగళవారం నరసాపురం మండలంలోని సారవ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వాసవి క్లబ్ నరసాపురం టీమ్ 2020 ఆధ్వర్యంలో రూ.80 వేల ఖరీదు చేసే సైన్సు పరికరాలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కైల లావణ్య సతీష్ వాసవీక్లబ్ టీమ్ 2020 సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో వాసవీక్లబ్ అధ్యక్ష,కార్యదర్శులు ఎ.మురళీ ఫణికుమార్, దేవత వెంకట సుబ్బారావు, వెంకట సోమరాజు గుప్త, ఎ.బద్రి వెంకట సుబ్బారావు, కె.బాబు తదితరులు పాల్గొన్నారు.

చర్చి నిర్మాణానికి సిమెంట్ బస్తాల వితరణ

పాలకొల్లు అర్బన్: మండలంలోని ఊటాడలో నిర్మిస్తున్న రూపాంతర దేవాలయానికి భీమవరంకి చెందిన జీడీవీ ఫౌండేషన్ చైర్మన్ గోగులమండ రాజేష్ ఖన్నా 100 సిమెంట్ బస్తాలు వితరణ చేశారు. వీటిని మంగళవారం సంఘ కాపరి రెవరెండ్ డాక్టర్ విప్పర్తి డేవిడ్‌రాజుకు రాజేష్ ఖన్నా అందజేశారు. ఏపీ పాలకొల్లు మండల పాస్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రె.డా.పుచ్చకాయల ఏసుదాసు, కె రూపస్, వై.ప్రభుదాసు, పెదపాటి భానుమూర్తి పాల్గొన్నారు.

మధుమేహం, రక్తపోటు పరీక్షలు తప్పనిసరి



మొగల్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో రికార్డులు పరిశీలిస్తున్న డాక్టర్ జయత్ర

మొగల్తూరు: మధుమేహం,రక్తపోటు ఉన్న వారికి తప్పనిసరిగా పరీక్షలు చేయాలని ప్రపంచ బ్యాంక్ వెరిఫికేషన్ కన్సల్టెంట్ డాక్టర్ జయత్ర సూచించారు. మంగళవారం మొగల్తూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి డాక్టర్లు, సిబ్బంది, ఆసుపత్రికి వచ్చిన రోగులతోను మాట్లాడిన ఆమె అనంతరం రికార్డులు తనిఖీ చేశారు. ప్రతి రోజూ ఎంత మంది రోగులు వస్తారు? ఎంత మందికి పరీక్షలు చేస్తారు? తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. మధుమేహం, రక్తపోటు ఉన్న వారు ఆహారపు అలవాట్లను మార్చుకుని, రోజూ కొంత సమయం వ్యాయామం చేయాలని సూచించారు. క్రమం తప్పకుండా మందులు తీసుకునేలా రోగులకు అవగాహన కల్పించాలని డాక్టర్లకు, రోగులకు సూచించారు. ఆసుపత్రికి అనుబంధంగా ఉన్న వెల్‌నెస్ సెంటర్‌ను సందర్శించారు. కార్యక్రమంలో డాక్టర్ ఒ.వినేష్, సిబ్బంది ఏఎస్ఎస్ఎంఎస్ మూర్తి, ఎస్‌జే సత్యవతి, బి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'ఆడుదాం ఆంధ్ర' కిట్ల అందజేత



ఆడుదాం ఆంధ్ర క్రీడా కిట్‌లు పంపిణీ చేస్తున్న దృశ్యం

నరసాపురం: యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికితీసేందుకు ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ చెప్పారు. మంగళవారం పట్టణంలోని 7వ సచివాలయం పరిధిలోని 14, 15 వార్డులు, 15వ వార్డు సచివాలయం పరిధిలోని 30, 31 వార్డుల్లో యువతకు ఆడుదాం ఆంధ్ర క్రీడా కిట్స్ పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న చైర్‌పర్సన్ మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వాలు కూడా యువతను క్రీడలవైపు తీసుకెళ్లేలా ఎలాంటి కార్యక్రమాలు చేపట్టలేదన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. విద్యార్థులతో పాటు ఇతర వృత్తుల్లో ఉన్న యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. కౌన్సిలర్లు వైకేఎస్, అడిదల శ్యామల, నాయకులు బళ్ల తాతాజీ, ఎండీ భాషాఖాన్, పెమ్మాడి మోహన్‌లాల్ పాల్గొన్నారు.

ఆర్టీసీతో సురక్షిత ప్రయాణం సాధ్యం



డ్రాలో గెలుపొందిన ప్రయాణికులకు బహుమతులు అందిస్తున్న దృశ్యం

నరసాపురం: ఆర్టీసీ ద్వారా సురక్షిత ప్రయాణం సాగించవచ్చని నరసాపురం ఆర్టీసీ డిపో మేనేజర్ ఎస్.సుబ్బన్నరెడ్డి అన్నారు. నరసాపురం బస్టాండ్ నుంచి వివిధ రూట్లలో ప్రవేశపెట్టిన గిఫ్ట్ స్కీమ్‌ను మంగళవారం బస్టాండ్‌లో నిర్వహించారు. దొడ్డిపట్ల, నిడదవోలు రూట్లలో ప్రయాణించిన ప్రయాణీల పేర్లను డ్రాతీసి విజేతలను ఎంపిక చేశారు. అనంతరం బహుమతులు అందించారు. ఈ సందర్భంగా డీఎం మాట్లాడుతూ ఆర్టీసీ విద్యార్థులకు, వృద్ధులకు రాయితీతో కూడిన ప్రయాణాలు అందిస్తుందని చెప్పారు. అలాంటి ఆర్టీసీ మనుగడ కోసం ప్రజలు సహకరించాలని చెప్పారు. ఆర్టీసీ బస్సుల ద్వారా ప్రయాణంతో భద్రతకు ఢోకా ఉండదని చెప్పారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డిపో మేనేజర్ టి.ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విజయవంతంగా డల్హౌసీ ట్రెక్కింగ్ క్యాంప్



డల్హౌసీ ట్రెక్కింగ్ క్యాంప్‌లో పాల్గొన్న భీమవరం వైహెచ్ఏఐ సభ్యులు

భీమవరం: యూత్ హాస్టల్స్ అసోసియేషన్ ఇండియా(వైహెచ్ఏఐ) ఆధ్వర్యంలో హిమాచల్‌ప్రదేశ్‌లోని డల్హౌస్‌లో ఈ నెల 10 నుంచి ఆరురోజులపాటు నిర్వహించిన నేషనల్ హిమాలయన్ డల్హౌసీ స్నో ట్రెక్కింగ్, ట్రైనింగ్ ఎక్స్‌పెడిషన్‌లో భీమవరం యూనిట్ సభ్యులు 10 మంది సభ్యులు పాల్గొన్నారని యూనిట్ చైర్మన్ మట్లపూడి సత్యనారాయణ మంగళవారం విలేకరులకు తెలిపారు. ఈ క్యాంపులో వివిధ రాష్ట్రాలకు చెందిన సుమారు 200 మంది పాల్గొనగా భీమవరం యూనిట్‌కు చెందిన జానపాటి మధుసూధనరావు, కటికరెడ్డి వెంకటరత్నం, పాదిలపు స్వామి, మంతెన పల్లాలరాజు, ఇంటి ఉదయభాస్కర్, పుల్లా దుర్గాప్రసాద్, వోలేటి లక్ష్మణరావు , భాస్కర పెద్దిరాజు, లక్ష్మపతిరాజు, శ్యామసుందరరాజు సాహసవంతమైన ట్రెక్కింగ్ ఎక్స్‌పెడిషన్‌లో పాల్గొనే అరుదైన అవకాశం దక్కించుకుని న్యూ ఢిల్లీ, ధర్మాసాల, డల్హౌస్, కాలాటోప్, మంగళ, అమృతసర్, వాగాబోర్డర్ తదితర ప్రదేశాలు సందర్శించి విజయవంతంగా మంగళవారం భీమవరం తిరిగివచ్చారన్నారు. డల్హౌసీ ట్రెక్కింగ్ బృందానికి కార్యదర్శి నందమూరి రాజేష్, కోశాధికారి బొండా శ్రీరామ్, తాళ్లపూడి గాంధీ, బోనం పాండురంగారావు అభినందనలు తెలిపారు.

సృజనాత్మకతను పెంపొందించుకోవాలి



పెనుగొండ బాలికొన్నత పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శనను తిలకిస్తున్న ఎంఈఓ శుభాకరరావు

పెనుగొండ: ప్రతి విద్యార్థీ సృజనాత్మకతను పెంపొందించుకోవడానికి కృషి చేయాలని పెనుగొండ మండల విద్యాశాఖాధికారి డి.శుభాకరరావు అన్నారు. మంగళవారం పెనుగొండ ఎస్వీకేపీ అండ్ కేవీఆర్ బాలికోన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్నారు. విజ్ఞాన శాస్త్రం పై అవగాహన పెంచుకోవడం వల్ల సృజనాత్మకత పెరుగుతుందన్నారు. మండలం నుంచి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల, ఎస్వీకేపీ అండ్ కేవీఆర్ బాలికోన్నత పాఠశాల, చెరుకువాడ,వడలి, సిద్ధాంతం, ఇలపర్రు, దేవ జెడ్పీ ఉన్నత పాఠశాలల నుంచి 21 మంది విద్యార్థులు 21 ప్రాజెక్టులతో వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొనగా విజేతలు వ్యక్తిగత విభాగంలో వడలి జెడ్పీ పాఠశాలకు చెందిన ఎం.యోగి, గ్రూపు విభాగంలో ఎస్వీకేపీ అండ్ కేవీఆర్ బాలికొన్నత పాఠశాల విద్యార్థిని కె.బాలవర్షిణి, ఉపాధ్యాయ విభాగంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలకు చెందిన సీహెచ్ మధులతలను ఎంపిక చేసినట్లు ఎంఈఓ-2పి రామకృష్ణ తెలిపారు. వీరు జిల్లా స్థాయిలో భీమవరంలో ఈ నెల 22, 23 తేదీల్లో నిర్వహించే పోటీల్లో పాల్గొంటారని వివరించారు.

జీవీఎస్‌వీఆర్ఎం పాఠశాలకు ఐరన్ ర్యాక్‌ల అందజేత

పాలకొల్లు సెంట్రల్: స్థానిక జీవీఎస్‌వీఆర్ఎం మునిసిపల్ ప్రాథమిక పాఠశాలకు దాత కామిశెట్టి అయ్యప్పనాయుడు ఐరన్ ర్యాక్‌లను అందజేశారు. మంగళవారం పాఠశాలలో ఈ ఐరన్ రాక్‌లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో-2 శర్మ మాట్లాడుతూ పాఠశాలలో లైబ్రరీ పుస్తకాలు, వంట సామగ్రిని పెట్టుకోవడానికి ఐరన్ ర్యాక్‌లు ఉపయోగపడుతాయన్నారు. హెచ్ఎం రాయపూడి భవానీప్రసాద్ పాల్గొన్నారు.

టెన్త్ ఒరిజినల్ మార్క్స్ లిస్ట్ పోయినది

పాలకొల్లు మండలం లంకల కోడేరు [illegible] గ్రామంకు చెందిన [illegible] అను నేను ది.12.12.2023 మంగళవారం లంకల కోడేరులోని [illegible] నుంచి [illegible] నేను 10వ తరగతి 1982 మార్చిలో [illegible] రిజిస్టర్ నెంబర్ 098540 పొందిన ఒరిజినల్ టెన్త్ క్లాస్ మార్క్స్ లిస్ట్ సర్టిఫికెట్ [illegible] దారిలో పడిపోయినది. ఎంత వెతికినా దొరకలేదు. కావున ఎవరికైనా దొరికిన నాకు అందజేయవలసిందిగా కోరి ప్రార్థిస్తున్నాను. సంప్రదించు: [illegible]4811

రైతులకు రాయితీపై విత్తనాల పంపిణీ



నరసాపురం రూరల్: చిట్టవరం రైతు భరోసా కేంద్రం వద్ద రైతులకు సబ్సిడీపై విత్తనాలు పంపిణీ చేస్తున్న దృశ్యం



మొగల్తూరు: మండల పరిషత్ సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ అందే సూర్యావతి

నరసాపురం రూరల్: రైతులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని ఏయంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, జెడ్పీటీసీ సభ్యుడు బొక్కా రాధాకృష్ణ అన్నారు. నరసాపురం మండలంలోని చిట్టవరం గ్రామంలో రైతులకు ప్రభుత్వం అందించిన సబ్సిడీ విత్తనాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తాడి లక్ష్మణరావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో తుఫాను ప్రభావంతో నష్టపోయిన రైతులందరినీ ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని, నారుముడులు కోల్పోయిన వారికి మాత్రం 80 శాతం సబ్సిడీపై విత్తనాలను అందిస్తున్నామన్నారు. రైతు సంక్షేమం విషయంలో గత ప్రభుత్వాల కంటే భిన్నంగా జగన్ సర్కారు పెట్టుబడి సాయం,, రైతుభరోసాకేంద్రాల ద్వారా రైతులకు అవసరమైన సేవలను గ్రామ పరిధిలోనే అందించే కార్యక్రమాలతో రైతులకు చేరువయ్యారన్నారు. వ్యవసాయ శాఖ ఏడీ అనిల్ కుమారి మాట్లాడుతూ నరసాపురం మండలంలో 12.04 హెక్టార్ల నారుమడికి 119 క్వింటాళ్ల విత్తనాలు, మొగల్తూరు మండలానికి గానూ 6.3 హెక్టార్ల నారుమడికి గాను 62.7 క్వింటాళ్ల విత్తనాలు, యలమంచిలి మండలానికి గానూ 8.03 హెక్టార్ల నారుమడికి గాను 79.4 క్వింటాళ్ల విత్తనాలు. వెరశి మొత్తంగా నరసాపురం డివిజన్ పరిధిలో 26.37 హెక్టార్కు 261.1 క్వింటాళ్ల విత్తనాలు 80 శాతం రాయితీపై అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మైలాబత్తుల సోని, ఎంపీటీసీ సభ్యుడు నక్కా లక్ష్మీనారాయణ, ఆత్మా చైర్మన్ కడలి రాంబాబు, సంగాని వడ్డికాసులు, కోళ్ల లక్ష్మీ శ్రీనివాస్, రైతులు వడ్డి మురళి నరసింహారావు, కుడిపూడి పార్థసారధి, గుబ్బల ఏడుకొండలు, కుడిపూడి మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

విత్తనాలను వినియోగించుకోవాలి

మొగల్తూరు: ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న వరి విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ అందే సూర్యావతి కోరారు. ఇటీవల ఏర్పడిన తుపాను కారణంగా కురిసిన భారీ వర్షాలకు అకుమడులు మునిగిపోయి రైతులు నష్టపోయారు. దీంతో ప్రభుత్వం ఆకుమడులు మునిగిపోయి నష్టపోయిన రైతులకు 80 శాతం సబ్సిడీపై విత్తనాలు పంపిణీ చేస్తున్నారు. మంగళవారం మండల పరిషత్ సమావేశం సందర్భంగా ఎంపీపీ సూర్యావతి వ్యవసాయశాఖ అందించిన వరి విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. సమావేశంలో జెడ్పీటీసీ సభ్యుడు తిరుమాని బాపూజీ, వైస్ ఎంపీపీలు కవురు సీతామహాలక్ష్మి కైలా సుబ్బారావు పాల్గొన్నారు.